# సేవాకార్యక్రమాలతో ఆత్మసంతృప్తి

రేపల్లెరూరల్, న్యూస్‌లైన్: సమాజ సేవా కార్యక్రమాల నిర్వహణ ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందని ప్రముఖ లివర్, జీర్ణకోశవ్యాధి వైద్యనిపుణుడు డాక్టర్ మైనేని సీతారామ్ తెలిపారు. పరిచూరి భావన్నారాయణ చౌదరి-రత్నమాణిక్యమ్మ జ్ఞాపకార్థం మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రారంభ సభకు ఎంసీఏ అధ్యక్షురాలు డాక్టర్ కె.కృష్ణకుమారి అధ్యక్షత వహించారు. డాక్టర్ సీతారామ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లోని పేదలకు సేవలు అందించాలన్నారు. శిబిరంలో ప్రత్యేక వైద్యనిపుణుడు జి.బాబూరావు, మండవ వేణు, మైనేని సీతారామ్, వై.సుబ్బారాయుడు, శివరామకృష్ణ, ఎం.శివకుమార్, ఆర్.వెంకటేశ్వరరావు, పి.దుర్గాప్రసాద్, ఎస్ఎస్ హాక్, కె.కౌశిక్ 350 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు.

## ప్రముఖులకు సన్మానం

ఈ సందర్భంగా ఎంసీఏ సభ్యులు అంతర్జాతీయ విలువిద్య నిపుణురాలు జ్యోతిసురేఖ, పిల్లల వైద్య నిపుణుడు ఆర్.వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, సభ్యులు వి.పూర్ణానంద్, ఎన్‌బీ రాజేంద్రప్రసాద్, కె.రత్నాకరబాబు, సాయిప్రసాద్, జి.బాపారావు, వి.సాంబశివరావు, సుబ్రహ్మణ్యం, కె.వాసుదేవరావు, జి.రాజశేఖర్‌బాబు పాల్గొన్నారు.



జ్యోతి సురేఖ, వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న ఎంసీఏ సభ్యులు

సాక్షి e-paper

# 800 మందికి వైద్యపరీక్షలు

2-12-2013

రేపల్లె: తీరప్రాంతంలోని రైతులు కష్టాల్లో వున్నారని వారిని ఆదుకునేందుకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ మైనేని సీతారామ్ అన్నారు. పరుచూరి భావన్నారాయణ చౌదరి, రత్నమాణిక్యంల జ్ఞాపకార్థం, దివంగత మైనేని సీతారామయ్య మనవడు మైనేని సీతారామ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఎంసీఏ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీరప్రాంతంలోని ప్రజలు విషజ్వరాలు, వివిధ రకాల వ్యాధులతో సతమతమవుతున్నారని, వారికి అండగా నిలిచేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. ఊపిరితిత్తుల వైద్యులు డాక్టర్ జి.బాబూరావు, మండవ వేణు, ఈఎన్‌టి వైద్య నిపుణులు వై.సుబ్బారావు, కిడ్నీ వైద్యులు జి.శివరామకృష్ణ, పిల్లల వైద్య నిపుణులు ధనుంజయరావు, ఆర్.వెంకటేశ్వరరావు, పి.దుర్గా ప్రసాద్, చర్మవ్యాధుల నిపుణులు ఎస్ఎస్ హాక్, షు గరు వ్యాధి నిపుణులు కె.కౌశిక్‌ల సుమారు 800 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీ య విలువిద్యా నిపుణురాలు (టర్కీ సెమీ ఫైనలిస్ట్) వెన్నం జ్యోతి సురేఖ, విజయవాడకు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు రావి వెంకటేశ్వరరావు ను ఎంసీఏ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ కొడాలి పాపారావు, డాక్టర్ రాధా కృష్ణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు, ఎంసీఏ అధ్యక్షురాలు కె.కృష్ణకుమారి, ఉపాధ్యక్షులు డాక్టర్ వి.ప్రకాశరావు, క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ ఎస్‌బి రాజేంద్ర ప్రసాద్, కె.రత్నాకర్ బాబులు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సీతారామ్

ఆంధ్రజ్యోతి